# విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

**పత్రికా ప్రకటన**

**ఆర్.సి.నం. VMRDA-17021(31)/1/2020-ADMIN-VMRDA(E-1247390), తేది:09.06.2025**

వి.యం.ఆర్.డి.ఏ , విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థచే నిర్మించబడిన షాపులు, ఆఫీసులు మరియు ఖాళీ స్థలములు నెలసరి అద్దె చెల్లింపు ప్రాతిపదికపై ఇచ్చుటకు నిర్ణయించడమైనది. సదరు షాపులు, ఆఫీసులు మరియు ఖాళీ స్థలములు "బహిరంగ వేలం" పాట ద్వారా నిర్ణయింపబడు ధరకు అద్దెకు ఇవ్వబడును. వీటి యొక్క పూర్తి వివరములు అనగా విస్తీర్ణము,అద్దె, వి.యం.ఆర్.డి.ఏ అప్సెట్ ధర మొదలగునవి వి.యం.ఆర్.డి.ఏ వెబ్ సైట్ **www.vmrda.gov.in** నందు పొందుపరచడమైనది. ఈ షాపులు, ఆఫీసులు మరియు ఖాళీ స్థలములు యదాతథంగా 3 సంవత్సరముల కాల పరిమితి కొరకు నెలసరి అద్దె ప్రాతిపదికపై వేలం వేయబడును. ఆశక్తిగల వారు, ధరఖాస్తులను వి.యం.ఆర్.డి.ఏ వెబ్ సైట్ నందు గాని లేదా వి.యం.ఆర్.డి. ఏ కార్యాలయము (8వ అంతస్తు) రెవిన్యూ విభాగం నందు గాని పొందవచ్చును, మరియు వారు ధరఖాస్తుతో పాటుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (VUDA బ్రాంచ్) సిరిపురం లో ధరఖాస్తు రుసుము ఒక్కంటికి ₹2,000/- లు చలానా రూపములో చెల్లించి, ధరావత్తు సొమ్ము(EMD) ఒక్కంటికి ₹50,000/- లు, ది మెట్రోపాలిటన్ కమీషనర్, వి.యం.ఆర్.డి.ఏ. విశాఖపట్నం వారి పేరున డి.డి. తీసుకొని, పూరించిన ధరఖాస్తు, చలానా, డి.డి.లు విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ కార్యాలయములో (8వ అంతస్తు) నందు **తేది: 09-06-2025 నుండి 24-06-2025** సాయంత్రము 5:00 గంటలలోపు అందజేయవలెను. ఎస్సీ/ఎస్టీ/పిహెచ్ క్యాటగిరి వారు అయినట్లయితే వారి కులము మరియు సంబంధిత ధృవపత్రమును జతపరచవలెను.

బహిరంగ వేలము-: **తేది: 26-06-2025 ఉ॥ 11:00** గంటలకు వి.యం.ఆర్.డి.ఏ. చిల్డ్రన్స్ థియేటర్, సిరిపురం, విశాఖపట్నం.

కార్యదర్శి
వి.యం.ఆర్.డి.ఏ. విశాఖపట్నం.